భావి చిత్రకారులకు మార్గదర్శి అంబాజీ

● ప్రముఖ కవి, రచయిత ఏనుగు నర్సింహారెడ్డి



అంబాజీకి విశిష్ట పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న ఇనాక్, తదితరులు

హైదరాబాద్ సిటీ/కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జీవం ఉట్టిపడేలా చిత్రాలను గీసే అంతర్జాతీయ చిత్రకారుడు అంబాజీ భవిష్యత్ తరాలకు మార్గదర్శి అని ప్రముఖ కవి, రచయిత ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు. చిన్నతనంలోనే పాఠశాలలో రాముడు అని రాయమంటే శ్రీరాముడి చిత్రపటాన్ని పలకపై చిత్రించారని ప్రశంసించారు. తెలుగు విశ్వవిద్యాలయం 38వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బాచుపల్లి ప్రాంగణంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అంబాజీకి అంతర్జాతీయ విశిష్ట పురస్కారం, రూ.లక్ష చెక్కును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇనాక్ మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి, కళలకు ఈ విశ్వవిద్యాలయం చిహ్నంగా నిలిచిందన్నారు. అంబాజీ చిత్రకళలో ద్రోణుడు లేని ఏకలవ్యుడిగా నిలిచారని తెలుగు యూనివర్సిటీ వీసీ కిషన్‌రావు అన్నారు. రిజిస్ట్రార్ రమేశ్ భట్టు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ చిత్రలేఖనం విద్యార్థులు అంబాజీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.



పురస్కారగ్రహీతలతో అతిథులు

ఆర్టీసీ ప్రగతిలో డ్రైవర్ల పాత్ర కీలకం

రవీంద్రభారతి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ప్రగతిలో డ్రైవర్ల పాత్ర కీలకమని గ్రేటర్ జోన్ ఈడీ వి.వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో మహాకవి సినారె కళాపీఠం ఆధ్వర్యంలో రవీంద్రభారతి కాన్ఫరెన్స్‌హాల్‌లో ఉత్తమ డ్రైవర్లకు సత్కారం చేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీఎస్‌ఆర్టీసీ దేశంలోనే నంబర్‌వన్‌గా కొనసాగుతోందన్నారు. ప్రమాదాల విషయంలో కూడా అతి తక్కువ రేటును నమోదు చేసుకుందని తెలిపారు. డ్రైవర్‌గా పనిచేస్తూ తోటి డ్రైవర్ల సేవలను గుర్తించి పురస్కారాలు ప్రదానం చేయడం రాములు గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు, ఆర్టీసీ సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖుస్రోషాఖాన్, టీఎస్ రావు, కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రామ్మోహన్, దాసరి దయానంద్ రెడ్డి, తేజ, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మరో 114 కృషి విజ్ఞాన కేంద్రాలు

● ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షుపాఠక్



సదస్సులో పాల్గొన్న డాక్టర్ హిమాన్షుపాఠక్, తదితరులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): దేశంలో మరో 114 కృషి విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్ ప్రకటించారు. తెలంగాణలోని కృషి విజ్ఞాన కేంద్రాలు 2024-25లో అమలు చేయాల్సిన వార్షిక కార్యాచరణ ప్రణాళిక గురించి చర్చించేందుకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న సదస్సును శుక్రవారం ఆయన రాజేంద్రనగర్‌లోని విస్తరణ విద్యాసంస్థలో ప్రారంభించారు. ఈ సదస్సును ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఐసీఏఆర్ అగ్రికల్చరల్ టెక్నాలజీ అప్లికేషన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(అటారీ) 10వ జోన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలను ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు. తద్వార రైతులకు మరింత మెరుగైన సేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.చంద్రశేఖర, వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వెంకటరమణ, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి.రఘురామిరెడ్డి, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ వి.సుధారాణి, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ విజయ, పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ మహేందర్, విశ్వవిద్యాలయం అధికారులు, శాస్త్రవేత్తలు, కేవీకేల కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు. కాగా, ఐసీఏఆర్‌లో ఉద్యోగంలో చేరిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్లు ఐసీఏఆర్ బలోపేతానికి కృషి చేయాలని డాక్టర్ హిమాన్షు పాఠక్ సూచించారు.

క్వాలిటీ ఎడ్యుకేషన్‌కు 'శివ్‌నాడార్' ది బెస్ట్

● 95 శాతం విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్



మాట్లాడుతున్న డాక్టర్ రాజీవ్‌కుమార్‌సింగ్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విద్య, ఉద్యోగావకాశాలు పొందాలనుకునే విద్యార్థులు, తల్లిదండ్రుల ఆకాంక్షలను ఢిల్లీలోని శివ్‌నాడార్ విశ్వవిద్యాలయం(ఎస్ఎన్‌యూ) తప్పకుండా నెరవేరుస్తుందని అడ్మిషన్స్ చైర్‌పర్సన్ డాక్టర్ రాజీవ్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శివనాడార్ యూనివర్సిటీ ప్రత్యేకతలు, అడ్మిషన్ల విధానం, గతేడాది సాధించిన ఫలితాల గురించి వివరించారు. యూనివర్సిటీలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, నాచురల్ సైన్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ విభాగాలు(స్కూల్స్) ఉన్నాయని, విలువలు, నైతికత, నాయకత్వ లక్షణాలతోపాటు బహుళ విభాగాల(మల్టీ డిసిప్లినరీ) విధానంతో అంతర్జాతీయస్థాయి విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్, ప్లేస్‌మెంట్స్ మధ్య రిలేషన్‌ను విద్యార్థులు అర్థం చేసుకునేలా శిక్షణ ఇచ్చేందుకు కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి యేటా 95 శాతం మంది విద్యార్థులకు(గరిష్ఠంగా రూ.58 లక్షలు, సగటున రూ.11 లక్షల ప్యాకేజీలతో) ప్లేస్‌మెంట్స్ వస్తున్నాయని చెప్పారు. అడ్మిషన్ల విధానం, ఫీజులు, ఇతర వివరాలకు శివ్‌నాడార్ యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

టెన్నిస్ రన్నరప్ వేమూరి అభయ



ఆకాంక్షకు ట్రోఫీ బహూకరిస్తున్న రామారావు, చాముండేశ్వర్‌నాథ్, తదితరులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఎఫ్ఎన్‌సీసీ జాతీయ మహిళల టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి వేమూరి అభయ రన్నరప్‌గా నిలవగా, ఆకాంక్ష(మహారాష్ట్ర) టైటిల్ కైవసం చేసుకుంది. శుక్రవారం ఫిలింనగర్‌లోని ఎఫ్ఎన్‌సీసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఫైనల్లో ఆకాంక్ష 6-4, 6-3తో అభయపై నెగ్గి, విజేతగా నిలిచింది. సినీనిర్మాత కేఎస్ రామారావు, హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షుడు చాముండేశ్వర్‌నాథ్ కలిసి ఆకాంక్షకు ట్రోఫీ బహూకరించారు. ముగింపు వేడుకకు అతిథిగా విచ్చేసిన స్టార్ షెట్లర్ సాత్విక్ సాయిరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చాముండేశ్వర్‌నాథ్ మాట్లాడుతూ జూలై-ఆగస్టులో జరగనున్న పారిస్ ఒలింపిక్స్‌లో సాత్విక్ పతకం సాధిస్తే బీఎండబ్ల్యూ కారును కానుకగా ఇస్తానని ప్రకటించారు.

ప్రజలకు అండగా ఉంటా..

● సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్

బేగంపేట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ఖైరతాబాద్ ప్రజలను ఎప్పటికీ మరచిపోలేనని, వారికి అండగా ఉంటానని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. సోమాజిగూడలోని జయా గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశానికి దానం నాగేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తనను సికింద్రాబాద్ ఎంపీగా ప్రకటించడంతో పోటీ చేస్తున్నానని, ఈ ఎన్నికల్లో ఖైరతాబాద్ ప్రజలు భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి, కార్పొరేటర్ వనం సంగీత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఫ్లుయెన్సర్ కనెక్ట్ యాప్ ఆవిష్కరణ



యాప్‌ను ఆవిష్కరిస్తున్న మిస్ ఆంధ్రప్రదేశ్ -2018 సహార్‌కృష్ణ తదితరులు

బేగంపేట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): చిరు వ్యాపారాలు తమ వ్యాపార ప్రచారాలను సులువుగా చేసుకునేందుకు ఇన్‌ఫ్లుయెన్సర్ కనెక్ట్ ఎంతో ఉపయోగపడుతుందని మిస్ ఆంధ్రప్రదేశ్ - 2018 సహార్ కృష్ణ అన్నారు. సోమాజిగూడ దమెట్రో రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్‌ఫ్లుయెన్సర్ కనెక్ట్ పోర్టల్ యాప్‌ను నిర్వాహకులు నరేంద్ర గోకవరకు, ఉపద్రష్ట పార్థసారథి, యోగా గురువు స్వాతి, డాక్టర్ గౌరీ వందనతో కలిసి సహార్ కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్న వ్యాపారులు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఈ యాప్ దోహదపడుతుందన్నారు. ప్రకటనల కోసం భారీగా ఖర్చు చేయలేని వారు ఈ యాప్ ద్వారా తక్కువ ఖర్చుతో ప్రచారం చేసుకోవచ్చన్నారు. తమ పోర్టల్‌లో నటీనటులతో పాటు రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు ఉంటారని నరేంద్ర తెలిపారు.

గోరిచెన్ గ్లేసియర్‌ను అధిరోహించిన ఎన్‌సీసీ విద్యార్థి



అరుణాచల్ ప్రదేశ్‌లోని గోరిచెన్ గ్లేసియర్‌పై ఎన్‌సీసీ విద్యార్థి ఉపేందర్

పంజాగుట్ట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లాకు చెందిన జి.ఉపేందర్ ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం(సీఏ)ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లో చురుకుగా పాల్గొంటున్నాడు. అరుణాచల్ ప్రదేశ్‌లోని దిరంగ్‌లో ఉన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ (నిమాస్)లో ప్రాథమిక పర్వతారోహణ కోర్సుకు ఎంపికయ్యాడు. మార్చి 21 నుంచి ఈ నెల 18వరకు నిమాస్లో ప్రాథమిక పర్వతారోహణ కోర్సును పూర్తి చేశాడు. శిక్షణలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని 16,460 అడుగుల ఎత్తైన గోరిచెన్ గ్లేసియర్‌ను అధిరోహించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర కుమార్, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ పి.విజయ హర్షం వ్యక్తం చేశారు.

కేర్ ఆస్పత్రిలో బాలుడికి అరుదైన శస్త్రచికిత్స



వివరాలు వెల్లడిస్తున్న కేర్ ఆస్పత్రి వైద్య బృందం

బంజారాహిల్స్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కేర్ ఆస్పత్రి లివర్ వైద్య బృందం బాలుడికి అరుదైన శస్త్రచికిత్స చేసింది. జన్యుపరమైన లోపం ఉన్న అలగిల్లి సిండ్రోమ్ వ్యాధితో బాధపడుతున్న 12 సంవత్సరాల బాలుడు వరుణ్‌కి కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఈ విషయమై శుక్రవారం వైద్య బృందం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. లక్ష మందిలో ఒకరికంటే తక్కువగానే వచ్చే అలగిల్లీ సిండ్రోమ్ వ్యాధితో వరుణ్ బాధపడుతున్నాడని, ఈ వ్యాధివల్ల కాలేయం లోపల పిత్త నాళాల వ్యవస్థ అభివృద్ధి చెందదని, దీని వల్ల కాలేయం, రక్తంలో పిత్తరసం చేరుతుందన్నారు. ఈ కారణంగా కామెర్లు, తీవ్రమైన దురద వస్తుందని, తదనంతర కాలంలో కాలేయం విఫలమవుతుందన్నారు. వరుణ్ ఈవ్యాధితో బాధపడుతున్నాడని, ఇగోలశాస్త్రంపై పరిశోధనలు చేయాలని ఈ బాలుడికి చిన్నతనం నుంచి ఈ వ్యాధి కారణంగా అనేక రకాల బాధలు పడ్డాడని తెలిపారు. ఇలాంటి తరుణంలో కేర్ ఆస్పత్రికి వచ్చిన వరుణ్‌ను ఇక్కడి వైద్య బృందం పరీక్షలు చేసి, కాలేయ మార్పిడి చేయాలని వరుణ్ తల్లికి చెప్పడంతో ఆమె కాలేయంలోని కొంతభాగాన్ని తీసి వరుణ్‌కు అమర్చి అరుదైన శస్త్రచికిత్స చేసినట్టు లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ మహ్మద్ నయీమ్ తెలిపారు. అతి బలహీనమైన, సున్నితమైన చిన్నారికి క్లిష్టమైన కాలేయ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా చేయటం కేర్ ఆసుపత్రి వైద్య బృందం నైపుణ్యమని ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సయోద్ క్వమాన్ అన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అజిత్ సింగ్, అనస్థీషియా విభాగం వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

లివర్ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలి



సైక్లథాన్ ప్రారంభిస్తున్న ఏసీపీ సంజయ్ కుమార్

పంజాగుట్ట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): లివర్ సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే లివర్ కేన్సర్, లివర్ సిర్రోసిస్ వంటి ప్రమాదకర పరిస్థితులకు దారితీయకుండా జాగ్రత్త పడవచ్చని గ్లెనిగల్స్ హాస్పిటల్స్ సీఈఓ డాక్టర్ నాగేశ్‌రావు తెలిపారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా శుక్రవారం లక్డికాపూల్‌లోని ఆస్పత్రి వద్ద ఆరోగ్యకరమైన జీవనశైలితో లివర్ సంబంధిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండవచ్చని, శారీరక, మానసిక ఆరోగ్యానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించి సైక్లథాన్, వాక్‌థాన్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సైక్లథాన్, వాక్‌థాన్‌ను సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. లివర్ సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం మద్యం, ఫ్యాటీలివర్, ఊబకా యమని సీనియర్ హెపటాలజిస్ట్, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ చందన్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ అమర్నాథ్, డాక్టర్ రాజగోపాల్ ఆచార్య డాక్టర్ స్మిత, గణేస్, హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ వ్యవస్థాపకుడు రవీందర్ పాల్గొన్నారు.

టోర్నమెంట్లతో క్రీడాకారుల్లో ఉత్సాహం



గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న సీపీ శ్రీనివాస్‌రెడ్డి

బంజారాహిల్స్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు టోర్నమెంట్లు ఎంతో ఉత్సాహాన్ని ఇవ్వడంతో పాటు తమ సామర్థ్యాన్ని పెంచుకునే వేదికలుగా ఉంటాయని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ సీబీ రాజు మెమోరియల్ ట్రోఫీ పేరుతో ఏర్పాటు చేసిన టెన్నిస్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమిషన ర్ ముఖ్య అతిథిగా హాజరై ఇండియన్ బ్యాట్‌మెంటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్‌తో కలిసి గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ టోర్నమెంట్ సింగిల్ విభాగంలో ఆకాంక్ష ప్రథమ స్థానంలో నిలవగా, అబయ మేమూరి రెండో స్థానంలో నిలిచారు. డబుల్స్ ఫైనల్‌లో మొదటి స్థానంలో ఆకాంక్ష, యువరాణి బెనర్జీ నిలవగా, రెండో స్థానంలో మేధావి సింగ్, ఆయుషా సింగ్ నిలిచారు. క్లబ్ అధ్యక్షుడు ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ... దేశంలో కొవిడ్ తరువాత రూ.10లక్షల ప్రైజ్ మనీతో ఒక్క టోర్నమెం ట్ కూడా జరగలేదని, దీన్ని తామే నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముళ్లపూడి మోహన్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ చాముండేశ్వరీనాథ్, సువెన్‌లైఫ్, హెచ్‌ఈఎస్ ఇన్ ఫ్రా ప్రైవేట్ ప్రతినిధులు జాస్తి వెంకట్, కృష్ణంరాజు, కాజా సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు కెఎస్ రామారావు, బాలరాజు పాల్గొన్నారు.

'హనుమాన్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి'

పంజాగుట్ట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతి రోజును రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ సంస్థలు డిమాండ్ చేశాయి. హనుమాన్ జయంతి సందర్భంగా ఈనెల 23న గౌలిగూడ హనుమాన్ ఆలయం నుంచి తాడ్ బండ్ వరకు 3 లక్షల మందితో వీర హనుమాన్ విజయ యాత్రను నిర్వహించనున్నట్టు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నరసింహ మూర్తి, పండరీనాథ్, ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వీర హనుమాన్ విజయ యాత్ర పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. వినాయక చవితి, శ్రీరామనవమి ఉత్సవం తర్వాత హనుమాన్ జయంతి ఉంటుందని ఆ రోజున సెలవు దినంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు శశిధర్, వెంకటేశ్వరరాజు, సుభాష్ చందర్, అజయ్ రాజు,రాకేష్, రాజేష్, అఖిల్,రాజు, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా సికింద్రాబాద్‌లోని మహబూబ్ కాలేజీలో శుక్రవారం జరిగిన విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు స్వాగతం పలికి మెమెంటో అందజేస్తున్న మహబూబ్ కాలేజీ మేనేజింగ్ కమిటీ, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పీఎల్ శ్రీనివాస్
- హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి)



సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా జి.కిషన్‌రెడ్డి నామినేషన్‌కు యూసుఫ్‌గూడ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరుతున్న బీజేపీ డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి సురభి నవీన్‌రావు, నాయకులు బి.జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, లక్ష్మారెడ్డి, రాజేందర్ గుప్తా, సందీప్, బానుతేజ, నాగార్జున, పొన్నాల శ్రీనివాస్, రాణిబాయ్, కరుణ, లక్ష్మి, కామేష్, సుమంత్ తదితరులు
- యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి)

బీజేపీలో పలువురి చేరిక



బీజేపీ కండువా కప్పుతున్న మర్రి పురురవారెడ్డి

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డివిజన్‌లోని బాపూనగర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బీజేపీలో చేరారు. బేగంపేటలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు టి.సందీప్‌కుమార్, శ్రీరామ్, పవన్‌కుమార్, గణేష్, జె.సాయితేజ, పృథ్వీ తదితరులు బీజేపీలో చేరారు. వారికి బీజేపీ నేత మర్రి పురురవారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ- ప్రధాని నరేంద్ర మోదీ నీతి, నిజాయితీతో అవినీతి మచ్చ లేకుండా పాలన సాగిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. బీజేపీ నాయకులు ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.



సంగీత కచేరిలో పాల్గొన్న శ్వేత, శరణ్య, భార్గవి తదితరులు

శిల్పారామంలో సంగీత కచేరి

మాదాపూర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సంగీత కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. శ్రీవాగ్దేవి సంగీత గురువర్యులు, గాయత్రి బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కచేరిలో శ్వేత, శరణ్య, భార్గవి, మొదలైన వారు, సీతమ్మ మాయమ్మ, జగనానందక, అన్నపూర్ణే, ఆదిలక్ష్మీ శ్రీమన్నారాయణ సంగీత కార్యక్రమాలు చేపట్టారు. పవన్ సింగ్ వయోలిన్, శ్రీకాంత్ మృదంగం, జి.వెంకటేష్ సహాయ సహకారాలు అందించారు.

ఆన్‌లైన్ ఉద్యోగాలంటూ మోసం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ఉద్యోగం ఇస్తామంటూ మోసానికి పాల్పడిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రహ్మత్‌నగర్‌లో నివాసముంటున్న సల్లా నాగ శివకుమార్ ప్రైవేట్ ఉద్యోగి. ఇతడికి ఈనెల 7న సాయంత్రం 7:22 గంటల సమయంలో అనుష్కా చౌదరి అనే పేరుతో ఉన్న టెలిగ్రామ్ మెస్సేజ్ వచ్చింది. ఆన్‌లైన్ ఉద్యోగాలిస్తామని చెప్పడంతో ఒప్పుకున్నాడు. మొదట ఓక లింక్ పంపి ఆ లింక్ మరి కొందరికి పంపాలన్నారు. అలా చేయగానే రూ.150 వేశారు. తర్వాత మరి కొన్ని లింకులు పంపి వాటిని కూడా పంపాలన్నారు. అలా చేసిన తరువాత రూ. 200 పంపారు. తరువాత మీరు ఉద్యోగిగా చేరాలంటే రూ. 1,013 డిపాజిట్ చేయాలని చెప్పడంతో ఆ నగదు పంపాడు. కొంత సమయం తరువాత రూ.500 పంపి తరువాత ఫోన్ చేసి మీ ఉద్యోగం ఖరారు అయిందన్నారు. అనంతరం మీరు టాస్క్‌లు చేయాలంటే రూ.7,513 డిపాజిట్ చేయాలని చెప్పారు. ఆ డబ్బు కట్టిన తరువాత డబ్బు తిరిగి రాకపోవడంతో తన డబ్బు తిరిగి పంపలేద ని అడిగాడు. మరికొంత డబ్బు డిపాజిట్ చేస్తే మొత్తం కలిపి పంపుతామని తెలిపారు. మళ్లీ రూ. 22,999 చెల్లించాడు. ఆ వెంటనే మళ్లీ మరికొంత డబ్బులు పంపాలని వారు చెప్పడంతో మోసపోయానని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పార్ట్‌టైమ్ ఉద్యోగం అంటూ..

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మీరు ఫ్రీగా ఉన్న సమయంలో టాస్క్‌లు చేసి డబ్బులు సంపాదించొచ్చని ఆన్‌లైన్ మోసానికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్లారెడ్డిగూడ ఇంజినీర్స్ కాలనీలో నివాసముండే శ్రీకాంత్ ఉద్యోగాల కోసం చూస్తున్నాడు. ఇతడికి 14-2-2024లో వాట్సప్‌లో క్రిష్ణ అనే వ్యక్తి మెస్సేజ్ పెట్టాడు. ఖాళీగా ఉన్న సమయంలో టాస్క్‌లు చేస్తూ ఆదాయం పొందవచ్చని చెప్పారు. గూగుల్ మ్యాప్స్ రేటింగ్‌లు ఇస్తూ టాస్క్‌లు చేయాలని తెలిపారు. ఇందులో బాగంగా పలు దఫాలు నగదు పంపాల్సి ఉంటుందని, టాస్క్‌లు పూర్తి చేసిన తరువాత మొత్తంగా వస్తుందని చెప్పడంతో దఫాల వారీగా మొత్తం రూ.75 వేలు చెల్లించాడు. ఎంతకీ డబ్బు రాకపోగా ఇంకా డిపాజిట్‌లు చేయాలని చెప్పడంతో మోసపోయానని గ్రహించి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశా డు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ వైద్యురాలిపై కేసు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా వైద్యం అందిస్తున్న నకిలీ వైద్యురాలిపై ఔషధ నియంత్రణ సంస్థ అధికారులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ పరిధిలోని ఫిలింనగర్‌లో డాక్టర్ పేరుతో వైద్యం అందిస్తున్న అన్నపురెడ్డి రాజ్యలక్ష్మి క్లినిక్‌ను గురు, శుక్రవారం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఆమెకు ఎలాంటి వైద్య అర్హత లు లేవని గుర్తించారు. ఆమె నుంచి లక్ష రూపాయల విలువ చేసే 40 రకాల మందులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

ఉచిత హీట్ స్ట్రోక్ క్లినిక్ ప్రారంభం

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఎండ దెబ్బ తగిలిన వారికి అలసట, తలనొప్పి, తలతిరగడం, వికారం వంటివి సర్వసాధారణంగా వస్తాయని న్యూరాలజిస్ట్ డా. నవ్య గోపాల్ అన్నారు. ఎండ దెబ్బ తగిలిన వారికి ఉచితంగా సేవలందించేందుకు బేగంపేటలో మెడికవర్ ఆస్పత్రి న్యూరో కన్సల్టేషన్ శిబిరం ప్రారంభించిందన్నారు. ఇతర బ్లడ్, ఇన్వెస్టిగేషన్స్‌పై 50 శాతం తగ్గింపు చార్జీలతో మే 31వరకు ఈ సేవలందిస్తున్నట్టు శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హీట్‌స్ట్రోక్ (ఎండ దెబ్బ)రాకముందే తరచుగా చెమటలు పడుతుంటాయని, నడవడంలో ఇబ్బంది, మూర్ఛపోవడం లేదంటే స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలంటాయన్నారు. వడదెబ్బ తగిలిన వెంటనే అత్యవసరంగా వైద్యం అందించకపోతే ప్రాణాలకే ముప్పు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. వేసవిలో ఇతర సీజన్లతో పోల్చుకుంటే ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ఎక్కువ పాటించాల్సిన అవసరముందన్నారు. జనరల్ ఫిజిషియన్ డా.రాజేష్ ఉక్కాల మాట్లాడుతూ... వేసవిలో ఆయిల్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఎండలో ప్రయాణాలు చేసే వారు గొడుగు, హెల్మట్, గ్లాజ్‌లు వాడాలని సూచించారు. కూల్‌డ్రింకులకు బదులు కొబ్బరి బొండా నీళ్లను ఎక్కువగా తాగాలని, మజ్జిగ అన్నంలో మామిడి పండ్లను కలిపి తినడంవల్ల విటమిన్ ఏ, డీ శరీరానికి అధిక మోతాదులో అందుతాయన్నారు. పలచని మజ్జిగలో నిమ్మరసం, ఉప్పు కలిపి పిల్లలు, పెద్దలు తాగితే ఆరోగ్యానికి మంచిదన్నారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీళ్లు తప్పక తీసుకోవాలన్నారు. ప్రధానంగా పసిపిల్లలపై ఎండ ప్రభావం పడకుండా చూసుకోవాలని సూచించారు.

బ్లాక్‌లో ఐపీఎల్ టికెట్లు

● ముగ్గురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల అరెస్ట్

మాదాపూర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బ్లాక్‌లో ఐపీఎల్ టికెట్లను అధిక ధరలకు విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొండాపూర్‌లో ఐపీఎల్ టికెట్లను ముగ్గురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సొంతూరి మధుబాబు, మాథ్యూ రోడ్రిక్స్, నిజంతన్ బ్లాక్‌లో అధిక ధరలకు రూ. 10వేల నుంచి రూ. 15వేల వరకు విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు దాడిచేసి వారినుంచి సన్ రైజర్స్ రాయల్ చాలెంజర్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు -15, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు పార్కింగ్ విషయంలో వ్యక్తిపై దాడి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కారు ఇక్కడెందుకు పార్కు చేస్తావని అసభ్యంగా మాట్లాడుతూ వ్యక్తిపై దాడి చేసిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. నల్లగండ్ల ప్రాంతానికి చెందిన అడ్వకేట్ చాణిక్య బండి తరచుగా ఆలీనగర్ సాయిసారధి కాలనీలోని శ్రీసాయి ద్వారకామ యి అపార్ట్‌మెంట్‌లోని తన బంధువైన వి.విశ్వనాథ్ ఇంటికి వస్తూ ఉంటాడు. ఈ నెల 18న ఉదయం 8.30 గంటలకు విశ్వనాథ్ ఇంటికి వచ్చి తన కారును పక్కనే ఉన్న సాయికృష్ణ అపార్ట్‌మెంట్ వద్ద పార్క్ చేశాడు. అక్కడ ఉన్న జీవీ సుబ్బారావు వచ్చి ఇక్కడెందుకు పార్క్ చేశారని గొడవ పెట్టుకున్నాడు. అంతే కాకుండా మద్యం తాగి ఉన్న సుబ్బారావు అసభ్యంగా మాట్లాడుతూ.. అతడి వాచ్‌మెన్ సహాయంతో దాడి చేశాడు. దీంతో బాధితుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యా దు చేశాడు. జీవీ సుబ్బారావు అపార్ట్‌మెంట్‌కు నీటి ట్యాంకర్ వచ్చింది. కారు తీయమంటే తీయకుండా చాణిక్య గొడవకు దిగి తనపై దాడి చేశాడని అతడిపై చర్యలు తీసుకోవాలని చాణిక్యపై ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఇరువర్గాల నుంచి ఫిర్యాదులు తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పట్టాభిషేకం కోసం ఉత్సవ విగ్రహాలను తీసుకువెళుతున్న ఆలయకమిటీ సభ్యులు

ఘనంగా రాములవారి పట్టాభిషేకం

బోయినపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి కంసారిబజార్‌లో అతిపురాతన రామమందిరంలో శ్రీరామ మహాపట్టాభిషేక మహోత్సవం శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య రామయ్య సింహాసనాన్ని అధిష్టించారు. సీతమ్మతో కలిసి స్వామివారు రాజాధిరాజుగా దర్శనమిచ్చారు. అనంతరం వేదపండితులు శ్రీరామరాజ్యంలో ప్రజాశ్రేయస్సు ఎలా వర్ధిల్లిందో వివరించారు. పట్టాభిషేకం సందర్భంగా ఉత్సవమూర్తులను అందంగా అలకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని శ్రీరామచంద్రుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము గౌడ్, శ్రీనివాస్, నాగరాజ్, బలరామ్, మధు, సంతోష్, నవీన్ పాల్గొన్నారు.

స్వప్రయోజనాల కోసమే .. ఎస్సీ వర్గీకరణ అంశం బీజేపీకి తాకట్టు

● ప్రొ.గాలి వినోద్ కుమార్



ప్రొ.గాలి వినోద్ కుమార్

తార్నాక, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మందకృష్ణ మాదిగ తన స్వప్రయోజనాల కోసం ఎస్సీ వర్గీకరణ అంశాన్ని బీజేపీకి తాకట్టు పెట్టి మాదిగల అస్తిత్వాన్ని దెబ్బతీసేవిధంగా కుట్రలు పన్నుతున్నాడని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొ.గాలి వినోద్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తార్నాకలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు కోటి మందికి పైగా ఉన్న మాదిగ జాతిని మందకృష్ణ మాదిగ మనువాద పార్టీ అయిన బీజేపీకి పూర్తిగా తాకట్టు పెట్టిన కారణంగానే, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు రెండు ఎంపీ సీట్లను కూడా కేటాయించలేని పరిస్థితి దాపురించిందని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా మాదిగ మేధావులు, ఉద్యమకారులు, విద్యార్థులు, మహిళలు మేల్కొని మందకృష్ణ మాదిగమోసాలకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్‌లో మాదిగ జాతి తన అస్తిత్వాన్ని కోల్పోతుందని హెచ్చరించారు.

మహిళ అదృశ్యం



మంజుల (ఫైల్)

బౌద్ధనగర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సబిత తెలిపిన వివరాల ప్రకారం.. సీతాఫల్‌మండీకి చెందిన చింతపట్ల మంజుల(50), కుమారుడు మహేశ్వరాచారి, కోడలు ప్రియాంక ఈనెల 17వ తేదీ రాత్రి ఎనిమిదిన్నర గంటలకు తిరుపతి నుంచి ఇంటికి తిరిగివచ్చారు. ఇంట్లో తల్లి మంజుల కనిపించకపోవటంతో పాటు మొబైల్ ఫోన్ స్విచాఫ్ రావటంతో ఆమె కోసం పలుచోట్ల గాలించారు. మంజుల ఆచూకీ తెలియకపోవటంతో తన తల్లి కనిపించటంలేదని అదేరోజు రాత్రి పదిన్నరగంటలకు కుమారుడు చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పాదచారి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

మారేడుపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : గురువారం రాత్రి విద్యుత్ నియంత్రిక పక్క నుంచి కాలినడకన వెళుతున్న గుర్తుతెలియని(45) సంవత్సరాల వయసు గల వ్యక్తి ఇనుపకంచెను పట్టుకున్న సమయంలో షార్ట్ సర్క్యూట్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మారేడుపల్లి ఎస్‌ఐ కే.రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం... గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి, ఈదురు గాలులు వీస్తున్న సమయంలో మారేడుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఏసీ సెంటర్‌లోనికి వెళ్ళే క్రమంలో ఇనుపకంచే ఫినిషింగ్‌ను పట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఈ కేసును మారేడుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పార్ట్‌టైమ్ ఉద్యోగం అంటూ..

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మీరు ఫ్రీగా ఉన్న సమయంలో టాస్క్‌లు చేసి డబ్బులు సంపాదించొచ్చని ఆన్‌లైన్ మోసానికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్లారెడ్డిగూడ ఇంజినీర్స్ కాలనీలో నివాసముండే శ్రీకాంత్ ఉద్యోగాల కోసం చూస్తున్నాడు. ఇతడికి 14-2-2024లో వాట్సప్‌లో క్రిష్ణ అనే వ్యక్తి మెస్సేజ్ పెట్టాడు. ఖాళీగా ఉన్న సమయంలో టాస్క్‌లు చేస్తూ ఆదాయం పొందవచ్చని చెప్పారు. గూగుల్ మ్యాప్స్ రేటింగ్‌లు ఇస్తూ టాస్క్‌లు చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా పలు దఫాలు నగదు పంపాల్సి ఉంటుందని, టాస్క్‌లు పూర్తి చేసిన తరువాత మొత్తంగా వస్తుందని చెప్పడంతో దఫాల వారీగా మొత్తం రూ.75 వేలు చెల్లించాడు. ఎంతకీ డబ్బు రాకపోగా ఇంకా డిపాజిట్‌లు చేయాలని చెప్పడంతో మోసపోయానని గ్రహించి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్లాక్‌లో ఐపీఎల్ టికెట్లు అమ్ముతున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల అరెస్టు

మాదాపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌లో ఐపీఎల్ టికెట్లను అధిక ధరలకు విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొండాపూర్‌లో ఐపీఎల్ టికెట్లను ముగ్గురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సొంతూరి మధుబాబు, మాథ్యూ రోడ్రిక్స్, నిజంతన్ బ్లాక్‌లో అధిక ధరలకు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు దాడిచేసి వారి నుంచి సన్ రైజర్స్, రాయల్ ఛాలెంజర్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు-15, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు అండగా ఉంటా..

● సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్

బేగంపేట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిపించిన ఖైరతాబాద్ ప్రజలను ఎప్పటికీ మరచిపోలేనని, వారికి అండగా ఉంటానని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. సోమాజిగూడలోని జయా గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశానికి దానం నాగేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తనను సికింద్రాబాద్ ఎంపీగా ప్రకటించడంతో పోటీ చేస్తున్నానని, ఈ ఎన్నికల్లో ఖైరతాబాద్ ప్రజలు భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి, కార్పొరేటర్ వనం సంగీత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసే అవకాశమివ్వండి

● బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత



ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, జక్కుల మహేశ్వరరెడ్డి

బోయిన్‌పల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తన తండ్రి సాయన్నలాగా కంటోన్మెంట్ ప్రజలకు సేవ చేసే అవకాశమివ్వాలని కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత అన్నారు. కంటోన్మెంట్ ఉపఎన్నికలు పురస్కరించుకుని శుక్రవారం బోయిన్‌పల్లి కంసారి బజార్‌లో స్థానిక కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దతోకట్ట, శివాలయం వీధి, ఆర్యసమాజ్, దత్తాత్రేయ ఆలయం తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. దీంతో నివేదితకు మహిళలు పెద్దఎత్తున్న నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు చూస్తుంటే గెలుపు ఖాయమనిస్తుందన్నారు. తన తండ్రి దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందిత అందించిన సేవలను గుర్తుచేశారు. కంటోన్మెంట్‌లో అనేక సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గులాబీ పార్టీతోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమన్నారు. నాయకులు నర్సింగరావు, బండి రాజు, పద్మ, అంబిక, లక్ష్మి, జయ, రామకృష్ణ, మేరీరాణి పాల్గొన్నారు.

'నివేదితను భారీ మెజారిటీతో గెలిపించాలి'



బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్యారసాని శ్యామ్ కుమార్ తదితరులు

తిరుమలగిరి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి లాల్‌బజార్‌లోని వార్డ్-7 బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కంటోన్మెంట్ బోర్డ్ 7వ వార్డ్ మాజీ సభ్యులు ప్యారసాని శ్యామ్ కుమార్, ప్యారసాని భాగ్యశ్రీల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సాయన్న సేవలను కొనియాడారు. ప్రస్తుతం కంటోన్మెంట్ అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా స్వర్గీయ సాయన్న కూతురు నివేదితను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశానికి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న డా.ఆర్.గంగాధర్

ఎస్‌యూసీఐ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా

డా.ఆర్.గంగాధర్ నామినేషన్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఎస్‌యూసీఐ (సోషలిస్టు యూనిట్ సెంటర్ ఆఫ్ ఇండియా) పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా డా.ఆర్.గంగాధర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. సికింద్రాబాద్ క్లాక్‌టవర్ నుంచి వందలాది మంది పార్టీ కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి డిప్యూటీ జీహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ తమ పార్టీ నిరంతరాయంగా ప్రజా ఉద్యమాలు నిర్మిస్తోందని ఈక్రమంలో ఎన్నికల్లో పాల్గొంటుందని, తమ పార్టీ గెలిస్తే ప్రజా సమస్యలను పార్లమెంట్లో వినిపించి వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ తెలంగాణ రాష్ట్రకార్యదర్శి సీహెచ్.మురహరి, జిల్లా కార్యదర్శి పి.తేజ, రాష్ట్రనాయకులు భరత్ నాగరాజు పాల్గొన్నారు.

ఈసీసీఎస్ హెడ్ క్వార్టర్స్‌లో చలివేంద్రం



చలివేంద్రం ప్రారంభోత్సవంలో సొసైటీ అధ్యక్షుడు చిలుకుస్వామి

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వేసవిలో స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి పరిమితి సంఘం అధ్యక్షుడు చిలుకుస్వామి తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ ఈసీసీ సొసైటీ హెడ్‌క్వార్టర్స్ వద్ద చలివేంద్రంను ప్రారంభించారు. సొసైటీకి వచ్చే షేర్‌హోల్డర్లతో పాటు సొసైటీ భవనంలో ఉన్న బ్యాంకు కస్టమర్‌లకు, సాధారణ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.



తేజ్‌పాల్‌కు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న తేజ్‌పాల్

సికింద్రాబాద్, తిరుమలగిరి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ మాజీ శాసనసభ్యుడు, దివంగత సాయన్న ముఖ్య అనుచరులుగా ఉన్న పలువురు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీగణేష్ సమక్షంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సికింద్రాబాద్ పెరుమాళ్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త, ఏడో వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు తేజ్‌పాల్, మోండా మార్కెట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సదానంద్‌గౌడ్, అజయ్, రెండో వార్డు బీఆర్ఎస్ నాయకుడు నరేష్‌ముదిరాజ్, అజయ్ తదితరులు బీఆర్ఎస్‌ను వీడి హస్తం గూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, పార్టీలో ప్రతి ఒక్కరి సేవలకు గుర్తింపు ఉంటుందని అన్నారు. రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలో చేరిన వారికి కండువా కప్పుతున్న బీజేపీ నేత మర్రి పురురవారెడ్డి

కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిక

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డివిజన్‌లోని బాహూనగర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బీజేపీలో చేరారు. బేగంపేటలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు టి.సందీప్‌కుమార్, శ్రీరామ్, పవన్‌కుమార్, గణేష్, జె.సాయితేజ, పృథ్వి తదితరులు బీజేపీలో చేరగా బీజేపీ నేత మర్రి పురురవారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పురురవారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నీతి, నిజాయితీతో అవినీతి మచ్చలేకుండా పాలన సాగిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రవీణ్‌కుమార్, గుంటి సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పద్మారావు గౌడ్ నామినేషన్

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ నామినేషన్ వేశారు. శుక్రవారం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, మాగంటి గోపీనాథ్‌లతో కలిసి పద్మారావుగౌడ్ తన నివాసం నుంచి బయలుదేరేముందు పావురాలను ఎగురవేశారు. అనంతరం జోనల్ మునిసిపల్ కమిషనర్ కార్యాలయంకు చేరుకుని రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు.



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా సికింద్రాబాద్‌లోని మహబూబ్ కాలేజీలో శుక్రవారం జరిగిన విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు స్వాగతం పలికి మెమెంటోను అందజేస్తున్న మహబూబ్ కాలేజీ మేనేజింగ్ కమిటీ సభ్యుడు బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పి.ఎల్.శ్రీనివాస్

-హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

ప్రశాంత్ కుటుంబానికి న్యాయం చేయాలి

● తల్లుల సంఘం



రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తల్లుల సంఘం ప్రతినిధులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గురుకుల హాస్టల్‌లో ఉంటున్న ప్రశాంత్ అనే విద్యార్థి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జి.భాగ్యలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శుక్రవారం తల్లుల సంఘం ఆధ్వర్యంలో అడ్డగుట్టలోని మారేడుపల్లి రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి గురుకుల హాస్టల్‌లో చదువుకుంటున్న ప్రశాంత్ ఆరవ తరగతి చదువుతున్నాడని, హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని అనారోగ్యానికి గురై మృతిచెందాడన్నారు. ప్రశాంత్ విషయంలో గురుకుల పాఠశాల సిబ్బంది ప్రవర్తించిన తీరును, పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే వారిని సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. చనిపోయిన ప్రశాంత్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అవుతున్నా ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రిని ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు.

విద్యార్థి ప్రశాంత్ మృతిపై వెంటనే కమిటీ వేసి ప్రతి మూడు నెలలకొకసారి సమీక్ష జరపాలన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాల హాస్టళ్లు, కస్తూరిబా గాంధీ హాస్టళ్లు, బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు అనుగుణంగా వసతులు ఏర్పాటుచేయాలన్నారు. నిరసన కార్యక్రమంలో తెలంగాణ తల్లుల సంఘం ప్రతినిధులు జమున, రామలీల, లక్ష్మి, స్వరూ, ఎం.వీ.ఫౌండేషన్ ఆర్గనైజర్లు సువర్ణ, భాగ్య, రెమెడియల్ టీచర్లు లావణ్య, సౌజన్య పాల్గొన్నారు.

భావి చిత్రకారులకు మార్గదర్శి అంబాజీ

● ప్రముఖ కవి, రచయిత ఏనుగు నర్సింహారెడ్డి



అంబాజీకి విశిష్ట పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న ఇనాక్, తదితరులు

హైదరాబాద్ సిటీ/కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జీవం ఉట్టిపడేలా చిత్రాలను గీసే అంతర్జాతీయ చిత్రకారుడు అంబాజీ భవిష్యత్ తరాలకు మార్గదర్శి అని ప్రముఖ కవి, రచయిత ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు. చిన్నతనంలోనే పాఠశాలలో రాముడు అని రాయమంటే శ్రీరాముడి చిత్రపటాన్ని పలకపై చిత్రించారని ప్రశంసించారు. తెలుగు విశ్వవిద్యాలయం 38వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బాచుపల్లి ప్రాంగణంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అంబాజీకి అంతర్జాతీయ విశిష్ట పురస్కారం, రూ.లక్ష చెక్కును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇనాక్ మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి, కళలకు ఈ విశ్వవిద్యాలయం చిహ్నంగా నిలిచిందన్నారు. అంబాజీ చిత్రకళలో ద్రోణుడు లేని ఏకలవ్యుడిగా నిలిచారని తెలుగు యూనివర్సిటీ వీసీ కిషన్‌రావు అన్నారు. రిజిస్ట్రార్ రమేశ్ భట్టు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ చిత్రలేఖనం విద్యార్థులు అంబాజీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.



పురస్కారగ్రహీతలతో అతిథులు

ఆర్టీసీ ప్రగతిలో డ్రైవర్ల పాత్ర కీలకం

రవీంద్రభారతి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ప్రగతిలో డ్రైవర్ల పాత్ర కీలకమని గ్రేటర్ జోన్ ఈడీ వి.వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో మహాకవి సినారె కళాపీఠం ఆధ్వర్యంలో రవీంద్రభారతి కాన్ఫరెన్స్‌హాల్‌లో ఉత్తమ డ్రైవర్లకు సత్కారం చేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీ దేశంలోనే నంబర్‌వన్‌గా కొనసాగుతోందన్నారు. ప్రమాదాల విషయంలో కూడా అతి తక్కువ రేటును నమోదు చేసుకుందని తెలిపారు. డ్రైవర్‌గా పనిచేస్తూ తోటి డ్రైవర్ల సేవలను గుర్తించి పురస్కారాలు ప్రదానం చేయడం రాములు గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు, ఆర్టీసీ సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖుస్రోషాఖాన్, టీఎస్ రావు, కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రామ్మోహన్, దాసరి దయానంద్ రెడ్డి, తేజ, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న డాక్టర్ హిమాన్షుపాఠక్, తదితరులు

దేశంలో మరో 114 కృషి విజ్ఞాన కేంద్రాలు

● ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షుపాఠక్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): దేశంలో మరో 114 కృషి విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్ ప్రకటించారు. తెలంగాణలోని కృషి విజ్ఞాన కేంద్రాలు 2024-25లో అమలు చేయాల్సిన వార్షిక కార్యాచరణ ప్రణాళిక గురించి చర్చించేందుకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న సదస్సును శుక్రవారం ఆయన రాజేంద్రనగర్‌లోని విస్తరణ విద్యాసంస్థలో ప్రారంభించారు. ఈ సదస్సును ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఐసీఏఆర్ అగ్రికల్చరల్ టెక్నాలజీ అప్లికేషన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(అటారీ) 10వ జోన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలను ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు. తద్వార రైతులకు మరింత మెరుగైన సేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.చంద్రశేఖర, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వెంకటరమణ, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి.రఘురామిరెడ్డి, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ వి.సుధారాణి, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ విజయ, పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ మహేందర్, విశ్వవిద్యాలయం అధికారులు, శాస్త్రవేత్తలు, కేవీకేల కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు. కాగా, ఐసీఏఆర్‌లో ఉద్యోగంలో చేరిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్లు ఐసీఏఆర్ బలోపేతానికి కృషి చేయాలని డాక్టర్ హిమాన్షు పాఠక్ సూచించారు.

క్వాలిటీ ఎడ్యుకేషన్‌కు 'శివ్‌నాడార్' ది బెస్ట్

● 95 శాతం విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్



మాట్లాడుతున్న డాక్టర్ రాజీవ్‌కుమార్‌సింగ్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విద్య, ఉద్యోగావకాశాలు పొందాలనుకునే విద్యార్థులు, తల్లిదండ్రుల ఆకాంక్షలను ఢిల్లీలోని శివ్‌నాడార్ విశ్వవిద్యాలయం(ఎస్ఎన్‌యూ) తప్పకుండా నెరవేరుస్తుందని అడ్మిషన్స్ చైర్‌పర్సన్ డాక్టర్ రాజీవ్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శివనాడార్ యూనివర్సిటీ ప్రత్యేకతలు, అడ్మిషన్ల విధానం, గతేడాది సాధించిన ఫలితాల గురించి వివరించారు. యూనివర్సిటీలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, నాచురల్ సైన్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ విభాగాలు(స్కూల్స్) ఉన్నాయని, విలువలు, నైతికత, నాయకత్వ లక్షణాలతోపాటు బహుళ విభాగాల(మల్టీ డిసిప్లినరీ) విధానంతో అంతర్జాతీయస్థాయి విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్, ప్లేస్‌మెంట్స్ మధ్య రిలేషన్‌ను విద్యార్థులు అర్థం చేసుకునేలా శిక్షణ ఇచ్చేందుకు కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి యేటా 95 శాతం మంది విద్యార్థులకు(గరిష్టంగా రూ.58 లక్షలు, సగటున రూ.11 లక్షల ప్యాకేజీలతో) ప్లేస్‌మెంట్స్ వస్తున్నాయని చెప్పారు. అడ్మిషన్ల విధానం, ఫీజులు, ఇతర వివరాలకు శివ్‌నాడార్ యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

టెన్నిస్ రన్నరప్ వేమూరి అభయ



ఆకాంక్షకు ట్రోఫీ బహూకరిస్తున్న రామారావు, చాముండేశ్వర్‌నాథ్, తదితరులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఎఫ్ఎన్‌సీసీ జాతీయ మహిళల టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి వేమూరి అభయ రన్నరప్‌గా నిలవగా, ఆకాంక్ష(మహారాష్ట్ర) టైటిల్ కైవసం చేసుకుంది. శుక్రవారం ఫిలింనగర్‌లోని ఎఫ్ఎన్‌సీసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఫైనల్లో ఆకాంక్ష 6-4, 6-3తో అభయపై నెగ్గి, విజేతగా నిలిచింది. సినీనిర్మాత కేఎస్ రామారావు, హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షుడు చాముండేశ్వర్‌నాథ్ కలిసి ఆకాంక్షకు ట్రోఫీ బహూకరించారు. ముగింపు వేడుకకు అతిథిగా విచ్చేసిన స్టార్ షెట్లర్ సాత్విక్ సాయిరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చాముండేశ్వర్‌నాథ్ మాట్లాడుతూ జూలై-ఆగస్టులో జరగనున్న పారిస్ ఒలింపిక్స్‌లో సాత్విక్ పతకం సాధిస్తే బీఎండబ్ల్యూ కారును కానుకగా ఇస్తానని ప్రకటించారు.